## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/69/2023**

**రాష్ట్ర రైతాంగానికి**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

**తేది: 30.08.2023 (బుధవారం) నుండి 03.09.2023 (ఆదివారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 37 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- బెట్ట పరిస్థితులు (3 వారాలు) ఉన్న వివిధ జిల్లాలలో నీటి వసతి గల రైతులు ప్రత్తి, మొక్కజొన్న, కంది, సోయాచిక్కుడు మొదలైన పంటలలలో నీటి తడులు ఇవ్వవలెను.
- పూత దశలో ఉన్న మొక్కజొన్న పంట బెట్ట పరిస్థితులను తట్టుకోలేదు కావున రైతులు పైరుకు జీవసంరక్షక నీటి తడి ఇవ్వవలెను.

వరి

- రాష్ట్రంలో ప్రస్తుతం వరి పంట పిలక దశ నుండి అంకురం దశలో ఉంది.
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు కలుగచేసే కారకాలు నివసించి వరి పంటను ఆశించును.
- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు గుంట నారుమడికి 400 గ్రా. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఇసుకలో కలిపి నారుమడిలో చల్లుకోవాలి.
- ఇప్పటి వరకు నార్లు మొదలు పెట్టని రైతులు దమ్ము చేసిన పొలాలలో స్వల్ప కాలిక వరి రకాలను ఎంపిక చేసుకొని నేరుగా విత్తనం వేదజల్లుకోవాలి.
- వరిలో దోమపోటు ఉద్ధృతి తగ్గించుటకు ప్రతీ రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలి బాటను తూర్పు పడమర దిశలలో ఏర్పాటు చేసుకోవాలి.

- వరిలో పైపాటుగా రసాయన ఎరువులు దుబ్బు చేసే దశలో మరియు అంకురం తొడిగే దశలో బురద పదునులో మాత్రమే పొలంలో సమానంగా వెదజల్లి మరలా 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.
- వరిలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో తాటాకు తెగులు గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 1.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మ్యాంకోజేబ్ మిశ్రమ మందు 2.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుల కొనలనుండి క్రింది వైపుకు ఎండినట్లయితే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులుగా గమనించవలెను. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఉల్లికోడు ఆశించే ప్రాంతాలలో నాటిన 10 నుండి 15 రోజులలో ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G గుళికలను పొలంలో వేసుకోవాలి.
- వరిలో పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కాండంతొలుచు పురుగును గమనించినట్లయితే నివారణకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 8 కిలోల

కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4G లేదా 4 కిలోల క్లోరాంట్రినిలిప్రోల్ 0.4G లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G గుళికలను పొలంలో వేసుకోవాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో ఆకునల్లి ఆశించే అవకాశం ఉన్నది. గమనించినట్లయితే నివారణకు 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ప్రత్తి

- రాష్ట్రంలో ప్రత్తి పంట పూత నుండి కాయ అభివృద్ధి దశలో ఉంది (45-65 DAS).
- వర్షాధార పంటలలో చివరి అంతర కృషి తరువాత గొడ్డు చాలు వేయడంద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.
- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 మరియు 40 రోజుల వయసున్న పంటకు మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు
    - ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
    - పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పెనుబంక గమనించడమైనది. నివారణకు, ఫ్లునికామిడ్ 0.4గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- రాష్ట్రంలో మొక్కజొన్న పంట మోకాలి ఎత్తు దశ నుండి కంకి ఏర్పడే దశలో ఉంది (30-65 DAS).
- వర్షాధార పంటలలో చివరి అంతర కృషి తరువాత గొడ్డు చాలు వేయడంద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.
- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పైపాటుగా ఎకరాకు 50 కిలోల యూరియాను పంట మోకాలు ఎత్తు దశలో, 50 కిలోల యూరియా మరియు 17 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను పంట పూత దశలో మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## సోయాచిక్కుడు

- రాష్ట్రంలో సోయాచిక్కుడు పంట పూత నుండి పిందె మరియు కాయ అభివృద్ధి దశలో ఉంది (45-65 DAS).
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పెంకు పురుగు మరియు కాండం ఈగ ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్తగా పురుగులు ఆశించకుండా 0.4 మి.లీ. థయోమిథాక్సాం + లాంబ్డా సైలోత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరం పొలంలో వెద జల్లుకోవాలి.

- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు నివారణకు, 1 మి.లీ. నోవల్యూరాన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ 20% EC లేదా 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయచిక్కుడులో పల్లాకు తెగులు గమనించడమైనది. నివారణకు
  - ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
  - ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉధృతిని నివారించవలెను.
  - తెగులు వ్యాప్తి చెందకుండా నివారించడానికి 1.25గ్రా. డైఫెన్ థైయూరాన్ లేదా 1.5 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 1.0 గ్రా ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- రాష్ట్రంలో పెసర పంట పూత నుండి కోత దశలో ఉంది (45-65 DAS).
- రాష్ట్రంలో మినుము పంట పూత నుండి కాయ అభివృద్ధి దశలో ఉంది (45-65 DAS).
- పెసర మరియు మినిములో పల్లాకు తెగులు గమనించడమైనది. నివారణకు
  - ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
  - ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉధృతిని నివారించవలెను.
  - పల్లాకు తెగులు ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, తెగులు ఉధృతి పెరిగి వ్యాప్తి చెందకుండా నివారించడానికి 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5గ్రా. డైఫెన్ థైయూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కాయతొలుచు పురుగు గమనించినట్లయితే నివారణకు,

- ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5మి.లీ. వేపనూనె లేదా 2.5మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ఉధృతి అధికంగా ఉన్నప్పుడు 1.0మి.లీ. నోవల్యూరాన్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2 మి.లీ. ఫ్లుబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుములో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నది. పురుగు గమనించినట్లయితే నివారణకు, 2.5 మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ లేదా 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- రాష్ట్రంలో కంది పంట మొక్క దశ నుండి శాకీయ దశలో ఉంది (30-65 DAS).
- వర్షాధార పంటలలో చివరి అంతర కృషి తరువాత గొడ్డు చాలు వేయడంద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.
- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- కందిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది. నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- మిరప పంట నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫొర కొమ్మకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ**

- వంగలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

**టమాట**

- టమాటలో ఆకుమాడు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మిలీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIV/69/2023**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 30.08.2023(Wednesday) TO 03.09.2023 (Sunday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29°C to 37°C and 21°C to 26°C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at isolated places over different parts of the state. The maximum and minimum temperatures are likely to range between 32°C to 37°C and 22°C to 26°C respectively.

## Weather based Agromet Advisories

- Farmers are advised to irrigate the crop if irrigation facility is available (Cotton, Maize, Redgram, Soybean) wherever the dryspell (3 weeks) is prevailing in the districts.
- Farmers are advised to give life saving irrigation to maize at tasseling stage as it is very sensitive to moisture stress.

### Rice

- Crop is at tiller initiation to panicle initiation stage.
- Farmers are advised to keep the paddy field bunds clean as the weeds present on the bunds acts as a alternate host for paddy stem borer and blast.
- Farmers who have not sown the nurseries are advised to go for direct sowing of paddy under puddled conditions (wet DSR) using short duration rice varieties.
- Farmers are advised to apply the Carbofuran 3G granules @ 400 g per 100 square meters of nursery (1 Gunta) one week before pulling of the nursery.
- Farmers are advised to form alleyways (20 cm width) in East West direction at two meters interval to reduce incidence of BPH.
- Farmers are advised to apply Nitrogen and Potassic fertilizers at maximum tillering stage and at panicle initiation stage as top dressing by draining out the water temporarily from the field and let the water 48 hours after application.
- **Incidence of Stem Rot disease is noticed in Rice. To control spray Propiconazole @ 1 ml or Hexaconazole @ 2 ml per liter of water.**
- **Incidence of Hispa is noticed in Rice. To control, spray Profenophos @ 2 ml or Chlorpyriphos @ 2.5 ml per litre of water.**
- **Incidence of Leaf Folder is noticed in Rice. To control, spray Cartap Hydrochloride @ 2 g or Chlorantriniliprole @ 0.4 ml or Flubendiamide @ 0.1 ml per litre of water.**
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml or Tricyclazole + Mancozeb @ 2.5g per litre of water.
- Incidence of BLB is noticed in rice.
  - If the leaf tips are started drying from top to bottom indicates the incidence of BLB.
  - Advised not to apply nitrogen fertilizers temporarily and drain out the water from the fields also.
  - Advised to spray Plantomycin @ 0.2 g + Copper Oxy Chloride @ 3 g or Agrimycin 0.4g + Copper Oxy Chloride 3 g per liter of water.
- Farmers are advised to apply Carbofuran 3G granules @ 10kg or Fipronil 0.3 G @ 8 kg per acre within 10 to 15 days after transplanting as preventive measure against Gall Midge.
- Farmers are advised to apply Carbofuran 3G @ 10 kg or Cartap Hydro Chloride 4G @ 8 kg or Chlorantriniliprole 0.4G @ 4 kg or Fipronil 0.3G @ 6 kg per acre at tillering stage (15 days after transplanting) as a preventive measure against Stem Borer.

- Prevailing weather conditions are congenial for the incidence of Leaf Mite in rice. If noticed, to control spray Wettable Sulphur @ 3 g or Dicofol @ 5ml or Spiromesifen @ 1 ml per litre of water.

## Cotton

- Crop is at flowering to boll development stage (45-65 DAS).
- Farmers are advised to form dead furrows or conservation furrows after last Intercultivation in flat method of sowing to conserve the moisture.
- Farmers are advised to go for Intercultivation wherever rainfall received to control weeds and to conserve the moisture.
- Farmers are advised to apply 25 kg urea and 10 kg Muriate of Potash per acre as top dressing at 40 and 60 days after sowing of Cotton crop under moist conditions, by pocketing method at 05 cm away from the plants.
- Sucking pests incidence in cotton.
  - As a prophylactic measure advised to go for stem application of Monocrotophos + Water at 30 and 45 days after sowing in the ratio of 1:4.
  - If incidence is very low advised to go for spraying of Neem oil @ 5 ml. If incidence is severe spray Acephate @ 1.5 g or Monocrotophos @ 1.6 ml or Acetamiprid @ 0.2 g per liter of water.
  - Incidence of Aphids is observed in Cotton. Advised to spray Flonicamid @ 0.4g per liter of water.

## Maize

- Crop is at knee high stage to ear formation stage (30-65 DAS).
- Farmers are advised to form dead furrows or conservation furrows after last Intercultivation in flat method of sowing to conserve the moisture.
- Farmers are advised to go for Intercultivation wherever rainfall received to control weeds and to conserve the moisture.
- Farmers are advised to apply top dressing of 50 kg Urea at knee high stage and 50kg Urea + 17 kg Muriate of Potash per acre as top dressing at tasseling stage under moist conditions in maize crop by pocketing method.
- Incidence of Fall Army Worm is observed in maize.
  - To control spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
  - Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.

## Soybean

- Soybean crop is at flowering to pod formation and elongation stage (45-65 DAS).
- Prevailing weather conditions are favorable for incidence of Stem Girdler and Stem Fly. As prophylactic measure to avoid the incidence, spray Thiamethoxam + Lambda-Cyhalothrin @ 0.4ml per liter or broad cast Carbofuran 3G granules @ 10kg per acre.
- To control Spodoptera in Soybean, advised to spray Novaluron @ 1 ml or Chlorpyriphos @ 2.5 ml or Thiodicarb @ 1.5g per liter of water.
- Incidence of Yellow Vein Mosaic Virus is noticed. To control,
  - If few plants are affected advised to up root the affected plants and burn them.
  - Further advised to install 10 yellow sticky traps per acre on community basis.

- To control further spread of YVMV advised to spray Diafenthiuron @ 1.25 g or Triazophos @ 1.5 ml or Acephate @ 1.0 g per litre of water to control the insect vector.

## Greengram and Blackgram

- Greengram crop is at flowering to harvesting stage (45-65 DAS).
- Blackgram crop is at flowering to pod filling stage (45-65 DAS).
- Incidence of Yellow Vein Mosaic Virus is noticed.
  - If few plants are affected advised to up root the affected plants and burn them. Further advised to install 10 yellow sticky traps per acre.
  - Initially advised to spray Neem oil @ 5ml per liter of water.
  - To control further spread advised to spray Monocrotophos @ 1.6 ml or Acetamiprid @ 0.2 g or Diafenthiuron @ 1.5 g per litre of water to control the insect vector.
- If incidence of Borers is noticed in greengram and Blackgram.
  - Initially advised to spray Neem oil @ 5ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.
  - If incidence is severe advised to go for application of Novaluron @ 1.0 ml or Monocrotophos @ 1.6 ml or Flubendiamide @ 0.2ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Maruca. If noticed, to control spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.

## Redgram

- Crop is at seedling to branching stage (30-65 DAS).
- Farmers are advised to form dead furrows or conservation furrows after last Intercultivation in flat method of sowing to conserve the moisture.
- Farmers are advised to go for Intercultivation wherever rainfall received to control weeds and to conserve the moisture.
- Incidence of Leaf Webber is noticed in Redgram. To control, spray Monocrotophos @ 1.6 ml or Quinalphos @ 2.5 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.

## Chilli

- If incidence of Damping off is noticed in Chilli nurseries, drench nursery bed with Copper-Oxy-Chloride @ 3 g per liter of water twice at 5-7 days interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Coneophora stem rot in Chillies. To control, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.

## Brinjal

- As a prophylactic measure to control sucking pests advised to go for spraying of Neem oil @ 5 ml per liter of water in the main field.
- Incidence of shoot and fruit borer is noticed in brinjal. To control,
  - Install 08-10 pheromone traps per acre
  - Spray Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised.
  - If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

## Tomato

- Incidence of Early Blight is noticed. To control, spray Mancozeb @ 3 g or Propiconazole @ 1ml per liter of water.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
  - Deworming in Sheep

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**